క్లుప్తంగా

ఘనంగా భీమన్న పండుగ


ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

నేరడిగొండ: మండల కేంద్రంలోని భీమన్న దేవాలయం వద్ద గురువారం భీమన్న పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పువాయిద్యాల నడుమ భక్తులు సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

కుష్ఠుపై అపోహలు వద్దు


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సాగర్

ఇచ్చోడ: కుష్ఠుపై అపోహలు పెట్టుకోవద్దని కుష్ఠు నివారణ విభాగం వైద్యులు సాగర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వ్యాధి సోకిన వారిలో శరీరంపై పాలిపోయిన రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతుల్లో తిమ్మిర్లు వస్తాయన్నారు. వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే సంబంధిత ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ


పంపిణీ చేస్తున్న స్మైల్ సొసైటీ సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్: స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పోతన్న ఇటీవల మృతి చెందాడు. మానవత దృక్పదంతో స్పందించి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సురేశ్, సాయిగౌడ్, రామకృష్ణ, సంతోష్ రెడ్డి, సీతారాం, కిరణ్, నజీర్, అఫ్సర్, నవీన్, భూమన్న పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని పర్ధాన్‌గూడ గ్రామానికి చెందిన బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు, ఆర్ఎస్ఎస్ కార్యకర్త మరప రాజు గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం పర్ధాన్‌గూడకు సందర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గజేందర్

బోథ్: సొనాల మండల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. గురువారం సొనాల, కోట గ్రామస్తులు ఆడె గజేందర్‌ను కలిశారు. రాజరాజేశ్వరి ఆలయానికి బోరును వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గాజుల పోతన్న, లోలపు పోశెట్టి, పసుల గంగాధర్, చిలుకూరి నరేందర్, గంగారెడ్డి, మునేశ్వర్ సోమన్న, కోట పవన్, బాలాజీ, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మెరుగు జనార్దన్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్‌లు వేర్వేరుగా గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఉన్నారు.

సన్మానం

బోథ్: మండల కేంద్రంలోని చెందిన సామాజిక సేవకుడు చట్ల ఉమేష్‌ను మైసమ్మ కాలనీవాసులు గురువారం శాలువాతో సత్కరించారు. కాలనీలో రోడ్డుపై నీరు నిల్వ ఉండటంతో కాలనీవాసులు ఇబ్బంది పడ్డారు. ఉమేష్ సొంత నిధులతో సీసీరోడ్డు వేయించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సురేశ్ వైద్య, రాఘవులు, బూస రాములు, భోజన్న, పాలిక్ రమేష్, తూము భాస్కర్, శేఖర్, అల్లాడి శేఖర్, నయీమ్, రాములు, శంకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

నిరంతర నిఘా.. పారదర్శకత


ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

- తహసీల్దార్ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు
- పాలనపరంగానూ మార్పులు

కైలాస్‌నగర్: దళారులకు చెక్‌పెట్టడంతో పాటు పాలనలో పారదర్శకత పెంపొందించేలా ఆదిలాబాద్ అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో కొత్తగా పలు సంస్కరణలను చేపట్టారు. ఉద్యోగులు, సిబ్బంది పనితీరుతో పాటు కార్యాలయానికి వచ్చేవారి రాకపోకలపై నిరంతర పర్యవేక్షణ ఉంచేందుకు వీలుగా ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలజారీలో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు నిబంధనలను పక్కాగా పాటించేలా చర్యలు చేపట్టడంతో పాటు దళారుల జోక్యానికి అస్కారం లేకుండా పలు మార్పులు చేశారు. తద్వారా పాలన వ్యవహారాలు సవ్యంగా సాగుతుండటంతో పాటు సర్టిఫికెట్ల జారీలో పెండింగ్ లేకుండా చూస్తున్నట్లుగా అధికారులు చెబుతున్నారు.

ఇదీ పరిస్థితి..

కలెక్టరేట్ ఆవరణలోనే కొనసాగినప్పటికీ ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సీసీ కెమెరాలనేవి ఉండేవి కావు. దీనికి తోడు మున్సిపల్ ప్రాంతం కావడంతో వివిధ పనుల నిమిత్తం ప్రతినిత్యం కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతుంటారు. ప్రతీ రోజు పదుల సంఖ్యలో కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల జారీ జరుగుతుంది. ఇదే అదునుగా కొంతమంది దళారులు తాము సర్టిఫికెట్లు చేయిస్తామంటూ అమయాక ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. కార్యాలయంలో పనిచేసే కొంత మంది సిబ్బందిని మచ్చిక చేసుకుని సర్టిఫికెట్లు పొందుతున్నారు. దళారులుగా మారిన కొంతమంది వ్యక్తులు రాజకీయ నాయకుల అండదండలతో కార్యాలయంలోకి వచ్చి దర్జాగా కూర్చుని ఉద్యోగులు, సిబ్బందితో పనిచేయించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిని గుర్తించిన అధికారులు పరిస్థితిని చక్కదిద్దేలా చర్యలకు ఉపక్రమించారు.

అక్రమాల కట్టడికి..

సర్టిఫికెట్లతో పాటు ధరణి భూ రిజిస్ట్రేషన్లలో దళారుల జోక్యాన్ని నియంత్రించడం, కార్యాలయ పాలనపై నిరంతరం పర్యవేక్షణ ఉంచేందుకు వీలుగా గత రెండు రోజుల కిందట ప్రత్యేక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తహసీల్దార్, కంప్యూటర్ ఆపరేటర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, కార్యాలయ ఉద్యోగులు విధులు నిర్వహించే గదులతో పాటు ధరణి భూ రిజిస్ట్రేషన్లు జరిగే గది, పోర్టికో వంటి ప్రాంతాల్లో మొత్తం ఎనిమిది కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో నిరంతర నిఘా పెరిగి పర్యవేక్షణ సులవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

పారదర్శకతకు దోహదం

కార్యాలయ పరిపాలన వ్యవహారాల్లో పారదర్శకతను పెంచడం, దళారుల జోక్యాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. దీంతో నిఘా పెరిగి కార్యాలయంలో ఏం జరుగుతుందనేదీ తెలుస్తోంది. ముఖ్యంగా సర్టిఫికెట్లు జారీ చేసే కంప్యూటర్ ఆపరేటర్ల గదిలోకి ఎవరెవరు వస్తున్నారు, అక్కడ ఏం జరుగతుందనేదాన్ని గుర్తిస్తున్నాం.
– విజయ్‌కాంత్, డిప్యూటీ తహసీల్దార్

ప్రజావాణితో సమస్యలు పరిష్కారం


దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

తాంసి: ప్రజావాణితో సమస్యలు పరిష్కారం అవుతాయని భీంపూర్ మండల ప్రత్యేకాధికారి కిషన్ అన్నారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావాణిలో భాగంగా ప్రజాపిర్యాధుల బహిరంగ విచారణ చేపట్టారు. ఇప్పటి వరకు వచ్చిన 55 ఫిర్యాదులపై చర్చించారు. పలు సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గడ్డం గోపాల కృష్ణారెడ్డి, తహసీల్దార్ నలంద ప్రియ, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చండి

బోథ్: బోథ్ మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికుడు జక్కుల వెంకటేష్ ప్రజావాణిలో విన్నవించారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు, హైమస్ట్ లైట్లు ఏర్పాటు, వారసంతలో సమస్యలు, బస్టాండ్ నుంచి ప్రధాన వీధుల్లో రోడ్లు నిర్మాణంతో పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఆదిలాబాద్‌రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అమలు, లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ రూరల్ మండల ప్రత్యేకాధికారి పద్మభూషన్ రాజు అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి బహిరంగా విచారణ ప్రజా వేదిక నిర్వహించారు. సంబంధిత అర్జీదారులను పిలిపించి వారి సమక్షంలో విచారణ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని మండల ప్రత్యేకాధికారి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం నిర్వహించిన పైలెట్ ప్రజావాణి ప్రజా పిర్యాదుల పరిష్కర బహిరంగ విచారణ వేదికకు హాజరయ్యారు. 72 ఆన్‌లైన్ దరఖాస్తులు రాగా, 25 దరఖాస్తులకు పరిష్కార మార్గాలను చూయించారు. కొత్తగా రేషన్ కార్డులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కలీమ్, ఎంపీడీవో రాజ్‌వీర్, వ్యవసాయాధికారి కృష్ణవేణి, ఏఈఓ నాగేంద్ర ప్రసాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రామారావ్, ఏపీఎం ఉత్తమ్, ఏపీవో వసంత్ రావు, ఆర్ఐ నాగోరావ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..



బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు


స్వాధీనం చేసుకున్న మద్యం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై దుబ్బక సునీల్ అన్నారు. గురువారం పలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. జైస్వాల్ పవాన్ షాపులో దొరికిన రూ. 5628 రూపాయల మద్యంను స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ జరిగిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే

బోథ్: సొనాల మండల కేంద్రంలోని ఎస్‌కె.ఉస్మాన్ అనే వ్యాపారి ఇంట్లో ఇటీవల చోరీ జరగడంతో, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ఇంటిని పరిశీలించారు. కుటుంబసభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగలను త్వరగా పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

బీజేపీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా


సాబ్లే సంతోష్ సింగ్

నేరడిగొండ: బీజేపీ నేరడిగొండ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు సాబ్లే సంతోష్ సింగ్ గురువారం తెలిపారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మనంద్‌కు రాజీనామా లేఖ అందజేశారు. పార్టీలో కష్టపడిన వారికి సముచిత గౌరవం దక్కడం ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని వీడటం బాధగా ఉన్నా తప్పని పరిస్థితుల్లో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.


కంది.. కనువిందు

కంది పూత దశకు చేరడంతో పంట పసుపు వర్ణంతో కనువిందు చేస్తోంది. సిరికొండ మండలంలోని రాంపూర్ శివారులో ఎక్కువ మంది రైతులు కంది సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట ఆశాజనకంగా ఉండడంతో దిగుబడిపై ఆశలు పెట్టుకున్నారు. - సిరికొండ

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

తలమడుగు: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు గురువారం తెలిపారు. పురవీధుల గుండా మంగళ హారతులతో స్వామి వారి బ్రహ్మోత్సవాల కరపత్రాలతో ఇంటింటికీ తిరుగుతూ స్వామివారి కల్యాణానికి హాజరుకావాలని కోరారు. 14 న ఆలయ ఆవరణలో ధ్వజస్తంభం ఆవిష్కరణ, యజ్ఞ కార్యక్రమం, స్వామి వారి కల్యాణం, రథోత్స కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆల య వేద పండితులు కళ్యాణ్ కుమార్ తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం

తలమడుగు: మండల కేంద్రంలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 15 నుంచి 19 వరకు నిర్వహించే శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను హాజరు కావాలని గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షుడు రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవన్న, స్వామి రెడ్డిలు ఆహ్వాన పత్రిక అందజేశారు.

పూలాజీబాబా బోధనలు అనుసరణీయం


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

బజార్‌హత్నూర్: శ్రీ సంత్ సద్గురు పూలాజీబాబా బోధనలు అనుసరణీయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని కొలారి గ్రామంలో పూలాజీబాబా ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. పూలాజీబాబా చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో నారాయణ, జల్కే పాండురంగ్, శంకర్, రాజారాం, చిల్కూరి భూమన్న, దీసీ రమణ, పరచ సాయన్న, దుబ్బుల చంద్రశేఖర్, కుర్మే లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డి సేవలు మరువలేనివి

తలమడుగు: ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ మహేందర్ రెడ్డి రైతుల కోసం చేసిన సేవలు మరువలేవని చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి అన్నారు. గోక మహేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో మహేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఈవో మోతే శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హీరాసుక జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): ఆదివాసీ పర్ధాన్ సంఘం హీరాసుక జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జైనథ్ మండల కేంద్రంలోని హీరాసుక విగ్రహానికి గురువారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైనథ్ తహసీల్దార్ నారాయణ మాట్లాడుతూ పర్ధాన్ సంఘం కుల దైవమైన హీరాసుక జయంతి వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ మండల అధ్యక్షుడు కోవా ప్రభాకర్, రాంకిషన్ తానాజీ, కోవా సత్యనారాయణ, శంకర్, మారుతి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని రాంనగర్‌లో కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. కష్టపడిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం దుబ్బగూడ గ్రామానికి సందర్శించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ తుంరం లక్ష్మణ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, నాయకులు పవార్ దుదిరామ్, కోరెంగా సుంకట్ రావ్, మీర్జా యాకుబ్‌బేగ్, మసుద్, జహిర్, సిడాం జంగు, నాగ్‌నాథ్, కేశవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అశోక్ కుమార్‌ను గెలిపించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్

ఆదిలాబాద్‌టౌన్: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్‌ను గెలిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దన్నారు. సీపీఎస్ రద్దు చేయించి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్నారు. సమావేశంలో కిష్టన్న, వి.అశోక్, లక్ష్మణరావు, సురేఖ, శ్రీనివాస్, స్వామి, విలాస్, గణేష్, మీరా, శంకర్ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం


సమావేశమైన బోథ్ ఎంపీడీవో రమేశ్

బోథ్: బోథ్, సొనాల మండలాల్లోని వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో ఎంపీడీవోలు రమేశ్, రాజేశ్వర్‌లు గురువారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్‌లు, ఓటరు లిస్టు గురించి చర్చించారు. త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్‌ల వివరాలను పార్టీల నాయకులకు తెలియజేశారు.

టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జిల్లాలో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలని తాలూకా పద్మశాలి సంఘం నాయకులు కోరారు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించారు. నాయకులు బొమ్మకంటి రమేశ్, మోర ఆశన్న, బూర్ల శంకరయ్య, అలిశెట్టి నాగన్న పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి


మాట్లాడుతున్న ముడుపు ప్రభాకర్‌రెడ్డి

ఎదులాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక కార్యకర్త, విద్యావేత్తగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఆయనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అరుణ్ కుమార్, కుంటాల రాములు, అమీనా ఖాన్, మహబూబ్ ఖాన్, బెజ్జంకి నర్సింగ్ రావు పాల్గొన్నారు.

'ఆలయాల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వలేదు'


పూజలు చేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆలయ నిర్మాణాలకు చిల్లిగవ్వ ఇవ్వలేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. జైనథ్ మండలంలోని అర్లి, కంత, ఆకోలి, కోరట, గూడా గ్రామాల్లోని హనుమాన్, రామ మందిరాలు, పోచమ్మ, మైసమ్మ ఆలయాలను గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.20 కోట్లతో పలు ఆలయాల నిర్మాణాలను చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కొరతతో నిలిచిపోయిన ఆలయాల నిర్మాణాలను పూర్తిచేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఆయన వెంట మార్కెట్టి గోవర్ధన్, నారాయణ, మెట్టు ప్రహ్లాద్, గండ్రత్ రమేశ్, భోజన్న, గంగయ్య, బట్టు సతీష్, ప్రభాకర్, రమణ, మహేశ్ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ తనిఖీ

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని కలెక్టరేట్‌లో గల ఆధార్ సెంటర్‌ను రాష్ట్ర యూఐడీఏ హైదరాబాద్ కార్యాలయ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ వివరాలపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు.

'జన్యుపరంగా సికిల్‌సెల్'

నేరడిగొండ: సికిల్‌సెల్ ఎక్కువగా జన్యుపరంగా సంక్రమిస్తుందని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. గురువారం లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినుల రక్త మూనాలను వైద్య సిబ్బంది సేకరించారు. ఒక వ్యక్తికి ఈ వ్యాధి లక్షణాలు లేకపోయినప్పటికీ, పుట్టిన సంతానికి మాత్రం వస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, వార్డెన్ స్వప్న, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఏఎన్ఎం లలిత, ఆశ కార్యకర్త జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యువత అన్నిరంగాల్లో రాణించాలి


బహుమతులు అందజేస్తున్న జాన్సన్ నాయక్

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రాంత యువత క్రీడలతో పాటు చదువులో రాణించాలని బీఆర్ఎస్ ఖానాపూర్ ఇన్‌చార్జి భూక్య జాన్సన్‌నాయక్ అన్నారు. ఏమాయికుంట ఈగల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈసందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంతోష్ చింతవార్, గణేష్ టహరే, దిపక్ చింతవార్, మీర్జా జీలానిబేగ్, జాదవ్ లఖన్ పాల్గొన్నారు.